అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 31 జూలై 2024 పేజీలు : 04

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన సేవలు అందిస్తాం

**- ప్రస్తుత పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా మారుస్తాం - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్**




పట్టణ శివారులో మొక్కలు నాటుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్ , మంత్రికి సమస్యలు తెలుపుతున్న మహిళలు

**ముదిగుబ్బ, జూలై 30 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో ఆధునిక, సాంకేతిక పరికరాలు, శిక్షణ పొందిన వైద్యులు, సిబ్బంది మౌళిక వసతులు కల్పించి నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ముదిగుబ్బ మండలంలో మంత్రి సత్యకుమార్‌యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అంతకుమునుపు పట్టణ శివారులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్‌టిఆర్ వైద్యసేవ, ఆయూష్మాన్ భారత్, బీమా పథకాలను సమన్వయపరిచి గుండె, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు దాదాపు 25 లక్షల రూపాయల వరకు వైద్యసేవలు అందిండానికి ప్రభుత్వ స్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆయూష్మాన్‌భారత్, ఎన్‌టిఆర్ వైద్యసేవ, ప్రధానమంత్రి ఆరోగ్యబీమా పథకాలను సమన్వయపరిచి అందించనున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక ప్రతిపక్షపార్టీ, వారి పత్రిక సరైన అవగాహన లేక ఉక్రోశంతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత వైకాపా పాలనలో 11.60 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ది అందించారని అందులో కేవలం 2 శాతం మందికి మాత్రమే 2.50 లక్షల వరకు ఆర్థిక సాయం పొందారన్నారు. ఆరోగ్యరంగంపై గత ప్రభుత్వం 200 కోట్ల రూపాయల బకాయిలు వుంచారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని వారి అక్రమాలకు వినియోగించుకున్నారన్నారు. సరైన వసతులు, నాణ్యమైన సేవలు లభించని ఆసుపత్రులకు సైతం వాటిని అందించారని తద్వారా వారు ఆదాయం పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. స్థానిక జనాభా ప్రాతిపదికన వెనుకబడిన ప్రాంతం పేద అవసరాలను గుర్తించి స్థానిక పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఆసుపత్రి భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులను నవీకరిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల వారు సైతం మన రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం స్థానిక నాగేంద్ర, శిరీష దంపతుల 9 నెలల చిన్నారి యోగేంద్ర పుట్టుకతోనే కళ్లు కనిపించడంలేదంటూ ఆయన దృష్టికి తీసుకరాగా ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపడతామని ఆ తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అంతకుమునుపు సంకేపల్లి సమీపంలో దాదాపు 25 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్‌సంపును మంత్రి ప్రారంభించారు. ఈ సంపు ద్వారా పలు గ్రామాలకు సరైన స్థాయిలో సకాలంలో తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. జిఒ నెంబర్ 143 రద్దు చేయాలని సచివాలయాల పరిధిలోని ఏఎన్‌ఎంలను పిహెచ్‌సి పరిధిలోకి మార్చాలని వారు కోరారు. విధి నిర్వహణలో భారంగా మారిన 43 యాప్‌లను తగ్గించాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు కదిరి తాలూకా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు గత కొన్నేళ్లుగా మండలంలో చుక్కల భూములు తొలగించాలని ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. మండలంలో దాదాపు 15 వేల ఎకరాలకుపైగా చుక్కలు భూములు వున్నాయని వాటిని తొలగించాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు విన్నవించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ నాయకులు కస్తూరిబా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆదినారాయణయాదవ్, బిజెపి మండల అధ్యక్షులు సోముల ప్రకాష్, మాలపాటి రామకృష్ణ, ఇందుకూరు ఓబిరెడ్డి, పసుపులేటి వెంకటేష్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప, కంచం లీలావతి, మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి నయూమ్‌మహమ్మద్, వివిధ శాఖల అధికారులు, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి హంగు ఆర్బాటం లేకుండా ముఖ్యమంత్రి ప్రజా వేదిక

**- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



జిల్లా అధికారులతో ప్రజా వేదిక కార్యక్రమాన్ని గురించి చర్చిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**మడకశిర టౌన్, జూలై 30 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోని గుండుమల గ్రామంలో ఎలాంటి హంగు ఆర్బాటం లేకుండా ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోని గుండుమల గ్రామ సభ కార్యక్రమాల్లో ఆగస్టు ఒకటో తేదిన ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను, హెలీప్యాడ్, ముఖ్యమంత్రి పాల్గొన్న దేశాలను ఈ రోజు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌పరిశీలించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రులు మాట్లాడుతూ.. ప్రతి నెల 1వ తేది జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొని, గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొంటారు. గ్రామ సమస్యలు పరిష్కరించడానికి ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించడానికి నివేదిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాత్ర ఎక్కువగా ఉంటుందని, గ్రామాల మధ్యలో బడి పక్కన, గుడి పక్కన, ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామాలోల సమస్యలు పరిష్కారానికి ఈ వేదిక మంచి ఫలితాలను ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాజు, స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అదనపు మోటార్లతో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్

**- పీఏబీఆర్‌తోపాటు ఎంపీఆర్, చాగల్లు వరకు నీటిని తీసుకెళతాం - తుంగభద్ర నుండి జిల్లాకు రావాల్సిన నీటి కోటా వచ్చే అవకాశం ఉంది - జిల్లాలో 1.5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించగలుగుతాం - మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ - నింబగల్లు సీపీడబ్ల్యు స్కీమ్ ఎస్ఎస్ ట్యాంకుల పరిశీలన**





నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాకు సూచనలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, పంప్‌హౌస్‌వద్ద మొక్క నాటుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

**ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త**

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి హెచ్ఎల్‌సీ కాలువ నుండి అదనపు మోటార్లతో నీటి పంపింగ్ చేపట్టి తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లాకలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ మండల పరిధిలోని నింబగల్లుగ్రామం వద్దగల సీపీడబ్ల్యు స్కీమ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి ప్రారంభమైన నీటి పంపింగ్‌ను పరిశీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల సామర్థ్యం, నీటిని నింపే పద్దతులు, హెచ్ఎల్‌సీ కాకుండా ఇతర మార్గాల ద్వారా ఎస్ఎస్ ట్యాంకుల్లోని నీటిని పంపింగ్ చేసే అవకాశాలపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, డీఈఈ అంజుమన్ సప్రీన్, ఏఈఈ ఫమీదాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ తాగునీటి విషయంలో జిల్లాకు శుభ పరిణాలు చోటు చేసుకున్నాయని ఒకటి జూన్‌లో మంచి వర్షాలు పడటం, జూలైలో అడపదడపాగా వర్షాలు పడిన కారణంగా బోర్‌వెల్స్, హ్యాండ్ బోర్స్ రీచార్జ్ కావడం ఒకటైతే తుంగభద్ర జలాశయంలో పుష్కకంగా నీరు చెరడం మరొకటన్నారు. తుంగభద్ర జలాశయంలో 90 టీఎంసీల పైచిలకు నీరు నిలువ ఉండటంతో ఈ ఏడాది సకాలంలో హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరిగిందన్నారు. హెచ్ఎల్‌సీ నీటిని పీఏబీఆర్, ఎంపీఆర్‌తో పాటు చాగల్లు రిజర్వాయర్ వరకు తీసుకెళతామన్నారు. ఈ ఏడాది తుంగభద్ర జలాశయం నుండి జిల్లాకు రావాల్సిన కోటా నీళ్లు వస్తాయన్న నమ్మకం ఏర్పడిందని 1.5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించగలుగుతామన్నారు. జిల్లాలోని వివిధ తాగునీటి పథకాలను నీటిని అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరాకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. నింబగల్లులో ట్రాక్టర్ ఇంజన్లతో కాలువ నుండి నీటిని పంపింగ్ చేసుకుంటే త్వరగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపుకోవచ్చని ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేయవచ్చని విలేఖరులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీఓ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దార్లు హరిప్రసాద్, మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయిక్రిష్ణ వంశీ పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లతో పనులు చేయించండి లేదా బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి

**- నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదు**
**- రోడ్లు వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయండి**
**- ప్రకాష్‌రెడ్డి అతని సోదరులు ఆపిన 35 రోడ్డు పనులు ప్రారంభించండి**
**- ఆర్‌డబ్ల్యుఎస్ పంచాయితీ అధికారులకు పరిటాల సునీత ఆదేశం**
**- రెండు శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం**



అధికారులతో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూలై 30 ప్రభాతవార్తబ్యూరో**


గత కొంతకాలంగా పనులు చేయకుండా మొండికేసిన కాంట్రాక్టర్లతో పనులు చేయించండి, లేదా బ్లాక్ లిస్ట్‌లో అయినా పెట్టండి అంటూ అధికారులకు మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపుకార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ పంచాయితీరాజ్ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అనంతపురం ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్‌ఈహెసాన్‌బాషా, శ్రీ సత్యసాయిజిల్లా ఎస్‌ఈ మల్లికార్జున, డీఈ రోహన వశీమ్, ఇతర ఏఈలు ముఖ్య అధికారులు పాల్గొన్నారు. అలాగే పంచాయితీ రాజ్ విభాగానికి సంబంధించి ఎస్‌ఈ కేఆర్ ప్రసాద్, డీఈ రసూల్, రామచంద్రారెడ్డి, ఈఈ చంద్రశేఖర్ 6 మండలాల అధికారులు పాల్గొన్నారు. మ ఉందుగా ఉదయం జరిగిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల సమావేశంలో సునీత మాట్లాడుతూ.. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకోని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకూరు బిసి కాలనీ, అనంతపురం పట్టణం శివారు ప్రాంతాలైన పాపంపేట, కక్కల పల్లి కాలనీ పంచాయితీల పరిధిలోఓని కాలనీల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన త్రాగునీటి పథకాలకు నిధులు లేక కాంట్రాక్టర్లకు కోట్లలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయన్నారు. అందుకే ఈ తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. కూడేరు మండలం చోళసముద్రదం గ్రామ పరిధజలో 1.2 కిలోమీటర్లు, హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ క్రాస్ కోసం 2 వందల మీటర్లు, ఎన్‌హెచ్ క్రాస్ కోసం 500 మీటర్లు, ఆత్మకూరు బైపాస్ క్రాస్ కోసం 100 మీటర్లు మొత్తం 2 కిలోమీటర్లు పైప్‌లైన్ పనులు ఆగిపోయాయన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోనూ, చోళ సముద్రం గ్రామం సర్పంచుతో మాట్లాడి అక్కడ పెండింగ్‌లో ఉన్న 1.2 కిలోమీటర్లు పైప్‌లైన్ పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న రోడ్లను ధ్వంసం చేసి నాసిరకంగా, ప్రజలకు ఉపయోగం లేకుండా తాగునీటి పనులు చేపట్టి కొళాయిలు బిగించారన్నారు. గత 5 సంవత్సరాల్లో సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ లేక పైప్ లైన్స్ ధ్వంసంతో నిరూపయోగంగా మారిందన్నారు. శ్రీ సత్యసాయిజిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీరు ఇచ్చేలా ఒక ప్రత్యేక స్కీమ్‌ను తయారు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలికంగా పనులు చేయకుండా ఉ న్న కాంట్రాక్టర్లతో పనులు చేయించాలన్నారు. వారు పనులు చేయకపోతే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలన్నారు. న ఇధులు విడుదల కోసం ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌ను కలిసి అడుగుతామన్నారు. మరోవైపు సాయంత్రం జరిగిన పంచాయితీ రాజ్ అధికారుల సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, ఆగిపోయిన పనుల గురించి ఆరా తీశారు. పనుల వివరాలు, నిధుల వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా అవసరమైన చోట ప్రధాన రహదారి నుంచి గ్రామాల్లోకి ఒక మండలం నుంచి మరొక మండలం పరిధిలోకి వచ్చే రోడ్లు వేయడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో ప్రతి మండలంలో 3 కోట్లతో రోడ్లు వేసే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో మంజూరై, ప్రకాష్‌రెడ్డి అతని సోదరులు ముడుపుల కోసం ఆపిన 35 రోడ్ల పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మిగిలిన వాటికి మండల వారీగా ప్రణాళికలు సిద్ధం చేస్తే సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి సమస్య తీసుకెళ్లానన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదని, నిర్దిష్ట కాల వ్యవధిలో రోడ్ల సమస్యకు కూడా పరిష్కారం చూపిద్దామన్నారు.

# గతంలో ఏం జరిగిందన్నది అనవసరం

**- ఇప్పటి నుంచి బాధ్యతగా పని చేయాలి**
**- సచివాలయం తనిఖీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు**
**- రుద్రం పేట సచివాలయం-1ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
**- ఎమ్మెల్యే రాకతో అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది**



సచివాలయం తనిఖీ చేసి వస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అనంతపురం అర్బన్, జూలై 30 ప్రభాతవార్త**

గతంలో ఏం జరిగిందన్నది అనవసరం.. ఇప్పటి నుంచి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సిందేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అర్బన్‌పరిధిలోని రుద్రం పేట సచివాలయం-1ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే రాకతో అక్కడి స్టిబ్బంది, అధికారులు అప్రమత్తమయ్యారు. మ ఉందుగా సచివాలయంలో రికార్డులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. అలాగే పంచాయితీ పరిధిలో ఉన్న ఫిర్యాదులు, సమస్యల పరిష్కారంపై ఆరా తీశారు. ఆ తర్వాత పంచాయితీ పరిధిలో జరుగుతున్న అభివృద్ది పనులగురించి ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్క అంశంపై ఎమ్మెల్యేదగ్గుపాటిప్రసాద్ ఆరాతీశారు. పంచాయితీ పరిధిలో ప్రజా సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, ముఖ్యంగా విద్యుత్ సమస్యలు, పారిశుద్య్ధ సమస్యలు ఉన్నాయని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. మరోవైపు గతంలో ఇక్కడ పని తీరు సరిగా లేదన్న విమర్శలు ఉన్నాయని, గతం గురించి అవసరం లేదని, ఇప్పటి నుంచి బాధ్యతగా పని చేయాలన్నారు. ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే.. కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా సమిష్టిగా శ్రమిద్దాం

**- జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ**




మాట్లాడుతున్న జిల్లాఎ స్పీ కెవి.మురళీకృష్ణ , కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు తదితరులు

**అనంతపురం, జూలై 30 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి పోలీసు అధికారులతో మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగిన గ్రేవ్ అండ్ నాన్‌గ్రేవ్‌ల పురోగతిపై ఎస్పీ పోలీసు స్టేషన్ వారీగా సమీక్ష చేశారు. కేసుల ఛేదింపు, పురోగతి కోసం పాటించాల్సి న విధి విధానాలు, మెళకువలపై దిశానిర్దేశం చేశారు. చెడునడత కల్గిన రౌడీషీటర్లు, కిరాయి హంతకులకు కౌన్సి లింగ్‌నిర్వహించి, సత్ప్రవర్తనతో నడుచుకునేలా చర్యలు తీసుకోవాలి, అనుమానాస్పద మృతికేసుల ఛేదింపును ప్రాధాన్యతగా తీసుకోవాలి, హత్య కేసు దర్యాప్తులో చూపించిన ఎఫర్ట్ స్ను ఈ కేసుల్లో పెట్టి ఛేదించాలి. ప్రత్యేక దృష్టి సారించి మిస్సి ంగ్ కేసులు, ఛీటింగ్ కోసం పెండెన్సీను తగ్గించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో దర్యాప్తు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేయాలి, నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాలలో ఉన్న ప్రొసీజర్ ప్రకారమే ముందుకెళ్లాలని సూచించారు. హిట్ అండ్ రన్ కాంపన్జేషన్, గుడ్ సమరిటన్, ఐరాడ్‌ల గురించి డిటిసి వీరరాజు అధికారులకు సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిటిసి వీరరాజు, డిఎస్పీలు టివివి ప్రతాప్, బి.శ్రీనివాసులు, జనార్ధన్‌నాయుడు, బివి.శివారెడ్డి, పలువురు సిఐలు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురండి

**- రాయలసీమ రీజనల్ ఇన్‌చార్జ్ హోంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్‌కుమార్**




గౌరవ వందనం స్వీకరిస్తున్న రాయలసీమ రీజనల్ ఇన్‌చార్జ్ హోంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్‌కుమార్

**అనంతపురం, జూలై 30 ప్రభాతవార్త ప్రతినిధి**

.ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని రాయలసీమ రీజియన్ ఇన్‌చార్జ హోంగార్డ్స కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లాలోని హోంగార్డ్స మంగళవారం పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ము ఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హోంగార్డ్స ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో చేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హోంగార్డ్స ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధులు మరింత సమర్ధవంతంగా ఎలా నిర్వహజంచవచ్చో దిశానిర్దేశం చేశారు. అనంతరం దర్బార్ నిర్వహించి హోంగార్డుల సమస్యలు, సాదక బాధకాలు తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మధు తదితరులు, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంత మంచి కోచింగ్‌కు రావడం చాలా సంతోషంగా ఉంది..

### - కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి



మాట్లాడుతున్న అమిలినేని యశ్వంత్ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జులై 30 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఏర్పాటు చేసిన ఉచిత మెగా డిఎస్సీ సెంటర్‌ను ఎమ్మెల్యే తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ.. ఇంత మంది కోచింగ్ రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా ఏమైనా వసతులు అవసరమా, సమస్యలు ఉంటే చెప్పాలని నిరుద్యోగులను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. మా ఎమ్మెల్యే మంచివారు అడగకముందే మాకు కోచింగ్ ఉపయోగపడే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని, ఆయనకు రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

### - పుట్టిన రోజు సందర్భంగా శ్రీకారం

**కళ్యాణదుర్గం టౌన్, జులై 30 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు జన్మదినం సందర్భంగా (ఆగస్టు 5) నియోజకవర్గంలోని గ్రామీణ నిరుద్యోగ యువత కోసమై అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ డ్రైవింగ్, మొబైల్ రిపేరింగ్, టైలరింగ్, బ్యూటీషన్, మెహంది, ఆయుర్వేద తెరపి, కంప్యూటర్, నర్సింగ్‌కేర్ తదితరాలు నిర్వహించబడుతున్నాయి. కళ్యాణదుర్గం కేంద్రంలో కేవలం తరగతులు నిర్వహించబడతాయి. అనంతపురం దగ్గర ఉన్న అభయ ప్రాంగణంలో ఉచిత వసతి భోజనంతో కూడిన ఉపాధి శిక్షణ ఇవ్వబడుతాయి. శిక్షణ అనంతరం వృత్తికి అవసరమైన పనిముట్లు 50 శాతం సబ్సిడితో అందజేయడం జరుగుతుంది. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య నిరుపేద, నిరుద్యోగ యువతి, యువకులు కళ్యాణదుర్గం లోని ప్రజా వేదిక వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9143535535, 9143545545లో సంప్రదించాలని కోరారు.

## గంగమ్మ మృతికి నివాళులు అర్పించిన మండల కన్వీనర్

**బ్రహ్మసముద్రం, జులై 30 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మ సముద్రం మండలం బుడిమేపల్లి గ్రామానికి చెందిన 13 వార్డ్ మెంబర్, టిడిపి నాయకులు గోళ్ల వెంకటేషులు తల్లి గోళ్ల గంగమ్మ అనారోగ్యం తో మృతి చెందారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు బుడిమేపల్లి గ్రామానికి చేరుకుని గంగమ్మ, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం గంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి పార్టీ ఎల్ల వేళలు కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్న ఎంఈఓ నాగమణి...

**రాయదుర్గం, జూలై 30 ప్రభాతవార్త:**




నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రైవేట్ పాఠశాలలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్న ఎంఈఓ నాగమణిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజినేయులు ఎంఈఓను విధుల నుండి తొలగించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల ల యాజమాన్యంతో ప్రతి నెల ముడుపులు తీసుకుంటూ వారు చేస్తున్నటువంటి విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా ఆయా పాఠశాలలో చేస్తున్నటువంటి పనులను సమర్థిస్తూ వారికి వత్తాసు పలుకుతున్న ఎంఈఓ నాగమణిని తక్షణమే విధుల నుంచి తొలగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో స్వతహాగా విద్యార్థులకు యూనిఫామ్‌లను, పాఠ్యపుస్తకాలను స్టేషనరీ మొత్తాన్ని అమ్ముతున్నారని పలుమార్లు దాదాపుగా 15 నుంచి 20సార్లు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్ళి ఆయా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విన్నవించినప్పటికి ఆమె మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. నేడు నారాయణ ప్రైవేట్ పాఠశాలల్లో స్టేషనరీ అమ్ముతున్నట్లు సంవత్సరం ఆధారాలతో పాఠశాల వద్దకు వెళ్లి అడ్డుకోవడంతో దీనిపై ఎంఈఓని వివరణ కోరగా ఆమె కల్లిబొల్లి మాటలు కాలయాపన చేస్తోందన్నారు. విద్యాశాఖ అధికారిగా ఉండి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఇంత పెద్ద ఎత్తున దోపిడి చేస్తున్న ఆయా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి వారితో కుమ్మక్కై ప్రతి నెల ముడుపులు తీసుకుంటూ వారికే ఒత్తిసు ఫలకడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అవినీతికి అలవాటు పడిన ఈమె గత 12సంవత్సరాలుగా ఒకే మండలంలో విద్యాశాఖ అధికారిగా పనిచేయడం వల్ల ఈమెతో కుమ్మకై ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు విద్య వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులతో చేస్తున్న దోపిడిలు పై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈఓ నాగమణిని తణమే విధుల నుంచి తొలగించాలని, విద్యాశాఖ నియమ నిబంధనలు విరుద్దంగా ప్రవర్థిస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలా చేయని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, అరవింద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిషేక్, కార్తీక, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించారు - కాలువలు మరిచారు

**గుత్తి, జూలై 30 ప్రభాతవార్త**



అడ్డంగా వున్న విద్యుత్ స్తంభం

గుత్తి మున్సిపల్ పరిధిలోని గుత్తిఆర్ఎస్ 3వవార్డులో నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మించినప్పటికి డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయడం మరిచారని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నుండి రౌఫ్ మకానం వరకు నూతనంగా లక్షల అంచనాతో సిమెంట్ రోడ్డు నిర్మించారు. అయితే ఆ ప్రాంతంలో రోడ్డులో అడ్డుగా వున్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకపోవడంతో పారిశుద్ధ్య కాలువల నిర్మాణం అటకెక్కింది. రాజకీయ ఒత్తిడుల కారణంగానే ఆ స్తంభాన్ని తొలగించలేదని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆ స్తంభాన్ని తొలగించి ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మురుగుకాలువలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

## మటన్ మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్...

### వ్యాపారస్థులకు సూచనలు, సలహాలు అందించిన కమీషనర్...

**రాయదుర్గం, జూలై 30 ప్రభాతవార్త:**



వ్యాపారస్థులతో మాట్లాడుతున్న కమీషనర్

పట్టణంలోని కెబి ప్యాలెస్ రోడ్డులో ఉన్న మటన్ మార్కెట్‌ను మంగళవారం ఉద యం మున్సిపల్ కమీషనర్ కిషోర్ మరియు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మటన్ వ్యాపారస్థులతో మాట్లాడుతూ అన్ని మాంసపు(చికెన్, టన్,బీఫ్, చేపలు) దుకానాములు లీకు లేకుండా రంధ్రములు లేని చెత్త బుట్టాలను ఏర్పాటు చేయాలన్నారు. మాసంమును కోయుటకు ఉపయోగించే కత్తులు, చాకులు,పాత్రలను వేడి నీళ్లతో కడగాలని సూచించారు. నిత్యం శుభ్రముతో పాటు క్రిమిసంహారక చేయాలని, మీ షాపులో పని చేయు వర్కర్లు హెడ్‌గౌన్, యప్రాన్ మరియు గ్లోవ్స్లులను విడిగా దరించాలన్నారు. దుకాణాల పరిసరాలల్లో పెనాయిల్, బ్లీచింగ్‌ను క్రమం తప్పకుండా చల్లాలని, మీ దుకాణంలో పనిచేయు వారికి చర్మ వ్యాధులుగాని, చేతి గోళ్ళు పెంచుకొని ఉండరాదన్నారు. మాసం వ్యర్థాలను రోడ్ల మీద కానీ కాలువల పై వేయారాదని, ఈగలు, రాకుండా మీ దుకాణాముల చుట్టూ ప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ నిబంధనలు పాటించని మాంసపు విక్రయ దుకాణాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు కిట్‌లు పంపిణీ....



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ2 వెంకట్ రమేష్

**రాయదుర్గం రూరల్, జూలై 30 ప్రభాతవార్త:**

పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రభుత్వం సరఫరా చేసిన విద్యార్థుల కిట్(టెక్ట్స్‌బుక్స్, నోట్‌బుక్స్,బ్యాగులు)ను మండల విద్యాశాఖ అధికారి2 వెంకట్ రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో 6339నోటు పుస్తకాలు, అదే విధంగా 1038మంది విద్యార్థులకు టెక్ట్ బుక్స్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు కే.వీఏష్, కళాశాల ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి డి.శ్రీనివాస్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంబూసియా చేపలతో దోమల నివారణ - డాక్టర్ కార్తిక్‌రెడ్డి



చేప పిల్లలను వదులుతున్న అధికారులు, సర్పంచు రత్నమ్మ

**బెలుగుప్ప, జులై 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో దుర్గమ్మ చెరువులో దోమల నివారించడానికి గంబ్యూసియా చేపలను 4వేలు డాక్టర్‌కార్తిక్ కుమార్‌రెడ్డి, సర్పంచు రత్నమ్మలు చెరువులోకి వదిలారు. ఈ సంద ర్భంగా డా.కార్తిక్‌కుమార్‌రెడ్డి, డా.ప్రియాం క మాట్లాడుతూ.. చెరువులో ఉన్న దోమలను నివారించడానికి మంగళవారం రోజు 4వేలు గాంబ్యూసియా చేపలను వదలడం జరిగిందని, దోమలను నివారించ వచ్చని తెలిపారు. ఈ చెరువులో ఉండే దోమల లార్వారు చేపలు తినడం వల్ల దోమల వృద్ధిని అరికట్ట వచ్చని వారు తెలిపారు. పరిసరాలలో నిల్వ ఉన్న మురికి నీటిలో ఈ దోమలు ఉండటం వల్ల బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని ప్రతి ఒక్కరూ దోమ తెరలను తప్పక వాడాలని తెలిపారు. దోమలను నివారించడానికి ఇంటిలో వేపాకు పొగను వేసుకోవాలని సలహాలు సూచనలు చేశారు. అందులో భాగంగా దోమల వల్ల వ్యాధులు మలేరియా, డయేరియా లాంటివి వ్యాధులు సంక్రమించకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బరాజు, విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, పరిపాలన అధికారి దామోదర, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, వసంత, పార్వతి, మాజీ ఎంపిపి తిమ్మప్ప, శ్రీనివాసులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - ఎఐఎస్ఎఫ్



విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యా ర్థులు ఎదుర్కొం టున్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు ప్రభు త్వం చర్యలు తీసు కోవాలని ఎఐఎస్ ఎఫ్ నియోజకవర్గం నాయకులు వినోద్, వెంకటనాయక్, లక్ష్మీప్రసాద్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో వున్న కాస్మోటిక్ బిల్లులు చెల్లించాలని, హాస్టళ్లలో ఖాళీలు భర్తీ చేయాలని, మర్మమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలుచేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న నార్పల నుండి జీపుజాత నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు విజయ్‌కుమార్, కిరణ్, ధనూష్, సునీల్, రామాంజి, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ కమీషనర్‌తో మేం వేగలేం

### - మాజీ మంత్రి పల్లెకు ఉద్యోగుల మొర



మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

మున్సిపాలిటీ వ్యవస్థపై ఏ మాత్రం అవగాహన లేని ఈ కమీషనర్‌తో మేం వేగలేమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వద్ద మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు మంగళవారం మొరపెట్టుకున్నారు. ముఖ్యంగా ఆయన ఒంటెద్దు పోకడలతో తమను వేధింపులకు గురి చేస్తున్నారని, సర్వీస్ రిజిష్టర్‌లో ఇంక్రిమెంట్ల కొరకు సంతకాలు చేయవలసి వచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. ఆడ, మగ తేడాల లేకుండా నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతున్నాడని, ఆయన తీరు మూలంగా పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసిందని, ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ వీధి, వివేకానంద రోడ్డు, సమాధి రోడ్డు, కుమ్మరపేట తదితర ప్రాంతాలలో త్రాగునీరు, మురుగునీరు కలుస్తున్నాయని వైద్యాధికారులు గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి శాసన సభలో ఈ విషయం ప్రస్తావించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారన్నారు. అంతే కాకుండా వీధి లైట్లు, పారిశుద్ధ్యంపై కౌన్సిలర్లు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పెడచెవిన పెడుతున్నాడని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పల్లె రఘునాథ్ రెడ్డి ఉన్నతాధికారులతో సంప్రదించి వారం రోజుల్లోపు ఆయనను బదిలీ చేసి నూతనకమీషనర్‌ను నియమించాలని కోరారు.

## రేణుమాకులపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు విన్నవించిన సర్పంచ్ బోయ రామాంజినేయులు



కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు సమస్యను వివరిస్తున్న రేణుమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు

**ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త**

గ్రామంలో దాదాపు గత 20 రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌ను మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామ సర్పంచ్ బోయ రామాంజినేయులు విన్నవించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం సాయంత్రం నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పరిశీలనకు రాగా ఈ మేరకు సమస్యను సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రజల ఇబ్బందులను చూడలేక సొంత ఖర్చుతో ట్యాంకర్‌తో పలు కాలనీలకు నీటిని సరఫరా చేయగా అప్పుడు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి గ్రామానికి ట్యాంకర్లు పంపారని కలెక్టర్ వివరించారు. దీంతో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరిగిన దృష్ట్య సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ జరుగుతోందని మరో వారం రోజుల్లో నీటి సరఫరాలో పురోగతి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఫమీదాలకు నీటి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

## అమ్మవార్లకు ఆషాడం బోనాలు

**ధర్మవరం రూరల్, జులై 30 ప్రభాతవార్త**



పూజలు అందుకుంటున్న అమ్మవారి మూల విరాట్



అమ్మవారికి బోనాలు తీసుకొస్తున్న మహిళలు

పట్టణంలో యాదవ వీధిలో వెలసి ఉన్న కోటగడ్డ పెద్దమ్మతల్లికి దుర్గామాతకు గంగమ్మ, పలువురు మహిళలు మంగళవారం భక్తి శ్రద్దలతో ఆషాఢం బోనాలు ఆలయాల వద్దకు చేరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. వరుణదేవుడు కరుణించి వానలు కురవాలని, అందరూ ఆయురారోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మహిళలు పూజలు చేసి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోటగడ్డ పెద్దమ్మతల్లి నిర్వాహకులు రాంప్రసాద్, దేవిశ్రీ ప్రసాద్, ఆదినారాయణ, గిరిజమ్మ, తులసమ్మ తదితర భక్తాదులు పాల్గొన్నారు.

## కందిపంట, మొక్కజొన్న విరివిగా సాగు చేయండి

**తాడిమర్రి, జులై 30 ప్రభాతవార్త**



మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మండలంలోని నార్సింపల్లి రైతు సేవా కేంద్ర పరిధిలోని నిడిగల్లు గ్రామంలో హేమంత్ అనే రైతు పండించిన మొక్క జొన్న పంట పొలాలను బిఆర్‌సి, ఏడిఏ విద్యావతి, సనావుల్లా, ధర్మవరం ఏడిఏ కృష్ణయ్య, అబ్దుల్ అలీ, స్థానిక వ్యవసాయ అధికారి రమాదేవితో కలిసి పరిశీలించారు. మొక్క జొన్న పంట జంటసాలు పద్ధతి, డ్రిప్ ద్వారా నీటి పారుదల విధానంలో పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. రైతుకు ఈ పంటను బోడే పద్దతిలో పండించిన యెడల మొక్కల సాంద్రత పెంపొందుతుందన్నారు. నీటి వసతి, ఎరువుల వాడకం సులభతరం అవుతుందని, పొటాష్ లోపం వల్ల నివారణకు ఎకరాకు 50 కెజిల పొటాష్ రెండు దఫాలుగా స్ప్రే చేయాలన్నారు. అలాగే మరో మహిళా రైతు చంద్రకళ పండించిన కంది పంటను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతు మిత్ర సోదరులు, నిడిగల్లు సర్పంచు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో హెరిటేజ్ వాక్



వారసత్వ సంపదపై విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 30 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో కేంద్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారత పురావస్తుశాఖ, కేంద్ర పర్యాటకశాఖ సహాయ సంచాలకులు కృపాకర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లేపాక్షిలో మంగళవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఓరియంటల్ పాఠశాల నుండి నంది



నంది విగ్రహం వద్ద విద్యార్థులు

విగ్రహం వరకు అక్కడి నుండి ఆలయం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చరిత్రకారులు మైనాస్వామి విద్యార్థులకు వారసత్వసంపద విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వారసత్వ సంపదపై అవగాహన కల్పించడమే హెరిటేజ్ వాక్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆలయంలో విజయనగర సామ్రాజ్య శిల్పశైలి, వీరభద్రస్వామి ఆలయ ప్రాశస్త్యం వివరించారు. ఆలయంలోని రెండో ప్రకారంలో అచ్యుతరాయల శాసనంలోని పలు విషయాలను వివరించారు. అదేవిధంగా మరికొన్ని శాసనాల్లో వున్న ప్రముఖ విషయాలను తెలియచేశారు. నాట్యమండపంలోని వేలాడే స్తంభం, పైకప్పు వేసిన తైలవర్ణచిత్రాల గురించి విద్యార్థులకు వివరించారు. ఏడుపడగల నాగేంద్రుడు, ఆలయంలోని శిల్పాలు, చిత్రకళలు విద్యార్థులను ఆకర్షించాయి. ఆసియా ఖండంలోని అతిపెద్దదైన వీరభద్రస్వామి తైలవర్ణ చిత్ర విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో భారతపురావస్తుశాఖ అధికారి బాలకృష్ణా రెడ్డి, లేపాక్షి రాము, పర్యాటక సమాచార అధికారి ప్రవీణ్, ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి, హిందూపురం బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ గురుమేగా, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలి...

### పిడిఎస్యు ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్




మాట్లాడుతున్న పిడిఎస్యూ ఉపాధ్యక్షులు మల్లెలప్రసాద్

**కణేకల్లు, జూలై 30 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలా హాస్టల్లో పాతబడినటువంటి బాంగ్లాలో నిర్వహిస్తున్నారన్నారు. వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెనూ విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తక్షణమే మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో కనీసం లైట్లు పోయినా, ఫ్యాన్లు లేకపోయినా బాత్రూంలో టాయిలెట్స్ క్లిన్ చేయడానికి అయినా వార్డెన్లు తమ సొంత డబ్బులతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో జనవరి నుంచి మెస్ బిల్లులు హాస్టళ్లకు అందలేదన్నారు. కాస్మొటిక్ చార్జీలు నవంబర్ నెల నుంచి ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అంలేదని, హాస్టల్ విద్యార్థులకు ట్యూటర్లుగా ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక సంవత్సరం నుంచి వారికి ఇస్తున్న జీతాలు చెల్లించలేదని, తక్షణమే ట్యూటర్లుగా ఉంటున్న హాస్టళ్లకు జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు ప్రతి నియోజకవర్గంలో హాస్టల్ విద్యార్థులు సమస్యలు ఈ ప్రభుత్వం స్పందించి పనులు త్వరిగతిన పూంర్తి చేయాలని, లేని పక్షంలో విద్యారంగా సమస్యలు పై పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతామని, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కార్యదర్శి ఉమేష్, నాయక్, వీరేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కోశాధికారి బండారు శంకర్, శ్రీహరి, నిరంజన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడివేడిగా మున్సిపల్ మీట్



మాట్లాడుతున్న కమీషనర్ శ్రీనివాసులు

**గుత్తి, జూలై 30 ప్రభాతవార్త**

మున్సిపాలిటీలో నిధులు లేకున్నప్పటికి కోట్లాది రూపాయల పనుల అంచనాతో అజెండా రూపొందిస్తున్నారని కౌన్సిలర్లు మండిపడ్డారు. మంగళవారం చైర్‌పర్సర్ వన్నూర్‌బీ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనకై అధికారులకు ఫోన్ చేస్తున్నా స్పందన లేదన్నారు. ప్రతి మీటింగ్‌లో సమస్యలు ప్రస్తావించినా పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. అదేవిధంగా పలు అభివృద్ధి పనులను రద్దు చేసి నూతన ధరల మేరకు అంచనాలు రూపొందించి సాంకేతిక అనుమతికై పంపాలని తీర్మానించారు. అన్నా క్యాంటీన్ త్వరితగతిన పూర్తి చేసేందుకు తీర్మానం జరిగింది. సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని కమీషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతులు పశు సంపదపై జాగ్రత్త వహించాలి

**తాడిమర్రి, జులై 30 ప్రభాతవార్త**

రైతులు తమ పశువులను కన్న బిడ్డల వలే ఎప్పటికప్పుడు సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పశువైద్య శాలలో జరిగిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ మీద ఆదారపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఉపయోగపడేలా రాష్ట్రీయ గోకుళ్ మిషన్, పశుగణాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సత్యసాయి జిల్లా జాయింట్ డైరెక్టర్ శుభదాస్, డా.సుధాకర్, కార్యనిర్వహణ అధికారి తదితరులు పాల్గొన్నారు. ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే ఆర్థికంగా అభివృద్ది సాధించుకోవాలని డాక్టర్ సుధాకర్ తెలిపారు. ఎనుములు, ఆవులు ఎదకొచ్చినప్పుడు ఎద సూది వేయించాలని, లింగ నిర్ధారిత వీర్యం ద్వారా 90శాతం పేయ దూడలు జన్మనిస్తాయని తెలిపారు. ఈ శిబిరంలో 45 పాడి పశువులకి గర్భకోశ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి, తాడిమర్రి డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించి విద్యుత్ సంస్థలే వేతనాలు చెల్లించాలి

## - మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

పామిడి, జులై 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో 26 వేలకు పైగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని దళారి వ్యవస్థను రద్దు చేసి వారందరినీ డిపార్ట్‌మెంట్ ఉదో ్యగులుగా గుర్తిస్తూ విద్యుత్ సంస్థలే వేతనాలను చెల్లించాలని విధు ్యత్ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు పామిడికి చెందిన విద్యుత్ కార్మికులు మంగళవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి విన్నవించారు. విద్యుత్ సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులకు అమలులో ఉన్నటువంటి మూలవేతనాన్ని విద్యుత్ కార్మికులకు కనీస వేతనముగా నిర్ణయించాలని, మేమంతా గత 10 ఏళ్ళ నుండి కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని వాచ్‌మెన్‌గా ఉన్నటువంటి వారికి ఐటిఐ ఉన్నట్లైతే 33-11 కేవి సబ్-స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించి రూ.16 వేలు, సీనియర్ ఆపరేటర్లకు రూ.27 వేల వేతనాన్ని ఇస్తున్నారు కానీ విధులు నిర్వర్తించే పాత కొత్త ఆపరేటర్లు అందరూ ఒకటే అని తెలియజేశారు. ప్రభుత్వం జి.ఓ నెంబర్ 151ను తీసుకొచ్చి వాచ్‌మెన్, షిఫ్ట్ అపరేటర్లుగా రూ.15 వేలతో కొంతకాలం విధులు నిర్వర్తించాలని అన్నారని అయితే మాకు కూడా పాత ఆపరేటర్లకు ఇస్తున్న రూ.27 వేల వేతనాన్ని అందించాలన్నారు. 10 ఏళ్ళ సర్వీస్ ఉన్నవారికి ఇన్సెంటివిటీ ఇస్తామని చెప్పారని, కాంట్రాక్ట్ కార్మికులకు పిఆర్‌సి, అరియర్స్ ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి వి ద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉ న్నారని దళారి వ్యవస్థను రద్దు చేసి వారందరినీ డిపార్ట్‌మెంట్ ఉదో ్యగులుగా గుర్తిస్తూ విద్యుత్ సంస్థలే వేతనాలను చెల్లిస్తూ రా ష్ట్రంలోని 26 వేల విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల కుటుంబా లకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని హామి ఇచ్చారు. మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన వారిలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు నరశింగరావు, ఇంద్రకుమార్, నారాయణస్వామి, సుదర్శన్‌బాబు, అజయ్‌కుమార్, నాగరాజు, దేవేంద్ర నాయక్, షేక్షావలి, ఎర్రిస్వామి, నరశింహ తదితరులు ఉన్నారు.



మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవిస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

# స్కీం వర్కర్ల తొలగింపులు ఆపాలి

## - తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక జిల్లాలో స్థానిక రాజకీయ నాయకులు స్కీం వర్కర్లపై దాడులు చేసి బలవంతపు రాజీనామాలు చేయి స్తున్నారు. చేయకపోతే బెదిరిస్తున్నారు. 2003 నుంచి పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల 670 మందిని తొలగించారు. వీరిలో ఎక్కువ మంది ఒంటరి మహిళలు ఉన్నారు. వీరిపై ఎలాంటి ఆరోపణలు లేకపోయినా స్థానిక నాయకులు చెప్పారని అధికారులు తొలగిస్తున్నారన్నారు. 20 సంవత్సరాలుగా పని చేస్తున్న విఓఏలను అక్రమంగా తొలగిస్తు న్నారు. రామ సంఘం తీర్మానం లేకుండా సభ్యుల అనుమతి లేకుండా సిసిలు ఏపిఎంలో బయట వ్యక్తులకు లాగినిచ్చిపని చేస్తున్నారన్నారు. సభ్యులు అనుమతి లేకుండా చేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని అందరినీ తొలగించినవి ఓఏలు అందరిని విధుల్లోకి తీసుకో వాలని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏటీఎం నాగరాజు, శ్రీనివాసులు, ఎండిఎం జిల్లా కోశాధి కారి సరస్వతి, వివోఏ జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ పాతన్న, విఓఏలు, యమ్‌డియమ్‌డియమ్ కార్మికులు పాల్గొన్నారు.




నిరసన తెలియజేస్తున్న దృశ్యం



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# క్రిసెంట్ విద్యార్థికి అబాకస్ ఛాంపియన్‌షిప్

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

నగరానికి చెందిన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఎస్సై నరేష్‌బాబు, ఆర్జెడి ఆఫీస్‌లో ఏఓగా పనిచేస్తున్న సురేఖ సంతానమైన ప్రథమేష్ క్రిసెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈ ఏడాది ప్రథమేష్ ప్రతిభ కనబర్చిన అబాకస్ ఛాంపియన్ షిప్ దక్కించుకున్నాడు. ఈ నేపథ్యం లో మంగళవారం పాఠశాలలో విద్యార్థి అభినందన కార్యక్రమం జరిగింది. స్కూల్ కరస్పాండెంట్ షమీం షఫీవుల్లా, హెడ్‌మాస్టర్ వెంకటేష్, మ్యాథమే టిక్స్ టీచర్స్ వత్సల, అరుణ తదితరులు మాట్లాడారు. ప్రథమేష్ సహజం గానే ప్రతిభావంతుని అబాకస్‌లో అపార ప్రతిభ కనబర్చి ఛాంపియన్‌గా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ అతడుమరిన్ని విజ యాలతో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రతిభా వంతులకు ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి విద్యార్థిలో సహజంగా ఉండే ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రథమేష్ మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు, క్రిసెంట్ పాఠశాల యాజమాన్యం, ప్రణవ్ అబాకస్ శిక్షణ కేంద్రం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో త్వరలో ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్ స్థానాన్ని దక్కించు కుంటానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గతంలోన ప్రథమ్ చెన్నై, తాడిపత్రి, తదితర చోట్ల జరిగిన అబాకస్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి అందరి మన్ననలు అందుకున్నాడు. పాఠశాల సిబ్బందితోపాటు రిసెంట్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు కేఎం షఫీవుల్లా, షకీలా విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

# సచివాలయ, వాలెంటరీ వ్యవస్థల తొలగింపు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

## - పెత్తందారీ తనానికి నిలువెత్తు నిదర్శనం

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

గతంలో ప్రజా సేవలను ఎన్టీఆర్ మండల వ్యవస్థ ద్వారా జిల్లా స్థాయి నుంచి మండల స్థాయికి తీసుకొస్తే.. అభివృద్ధి, పాలనా వికేంద్రీకరణలలో భాగంగా తమవైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం ఆ సేవలను సచివాలయ, వాలెంటీర్, జిల్లా పునర్వ్యవస్థీకరణ ఏర్పాటు ద్వారా పేదల ఇంటి వద్దకే తెచ్చింది. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తి, పేదలు తమ పనులను పక్కన పెట్టి రోజుల తరబడి అధికారుల చుట్టూ సుదూర ప్రాంతాలలో ఉన్న మండల, జిల్లా కేంద్రాలకు పోయే పరిస్థితుల నుంచి అన్ని రకాల సేవలు తమ ఇంటి వద్దే అందే విధంగా ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసింది. ఇవి రాజ్యాంగంలో పొందుపర్చిన 73, 74 అధికరణలకు, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి నిలువెత్తు సాక్షాలు. పేదలకు సంపూర్ణంగా న్యాయం చేసే వ్యవస్థలుగా మేధావులు కొనియాడారు.

# ప్రజలు వాహన చట్టాలను ఖచ్చితంగా పాటించాలి - సిఐ



వాహనదారునికి సూచనలు ఇస్తున్న సిఐ

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రా మాల్లో మంగళవారం సిఐ నాగార్జునరెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించా రు. వాహనదారులు వాహన లైసెన్స్, ఇన్సూరెన్స్, సంబం ధిత ఇతర డాక్యుమెంట్లు కలిగి వుండాలని, లేనియెడల తగిన జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహన చట్టాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు నష్టపరిహారం రావాలంటే డ్రైవి ంగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా వుండాలన్నారు. వాహనదారులు నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సిఐ తెలిపారు.

# ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలు ఎంపిక



గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని వెంగన్నపల్లి, పుప్పాల గ్రామాల్లో మంగళవా రం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఎం పిక చేసి అనంతరం ఎం ఆర్‌పిఎస్ జెండా దిమ్మెలను ఏర్పాటు చేశారు. ఎస్‌సి వర్గీకరణకు సంబంధించి కేసు సుప్రీం కోర్టులో వున్నట్లు, ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం వాదోపవాదాలు విని కేసు రిజర్వులో వుంచిందని ఏ క్షణమైన తీర్పు వెలువడే అవకాశం వున్నట్లు, అందువల్ల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల నుండి నడిపిస్తున్న ఉద్యమ ఫలితానికి ఇది నాంది అని తాడిపత్రి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ కో ఇన్‌చార్జ్ పుల్లయ్య, మండల అధ్యక్షులు నరసింహులు, సూర్యుడు తెలియచేశారు. ఎస్‌సి వర్గీకరణ ఏబిసిడిలుగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే విజయోత్సవ మహాసభలు జరుపుకోవాలని వారు కోరారు. అనంతరం వెంగన్నపల్లి, పుప్పాల గ్రామాల్లో గ్రామ కమిటీలను ఎన్నుకుని, అనంతరం వారికి బాధ్యతలు అప్పగించినట్లు నరసింహులు తెలిపారు.

# రామగిరితండా వాసులకు భూములను కేటాయించండి

## - రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్‌ను కోరిన ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్



వడిత్య శంకర్‌నాయక్‌కు విన్నవిస్తున్న దృశ్యం.

పామిడి, జులై 30 ప్రభాతవార్త

మండల పరిదిలోని రామగిరి ఎగువ, దిగువతండా వాసులకు భూములను కేటాయించాలని రా మగిరి ఎంపీటీసీ సభ్యులు మజ్జి గ రాజశేఖర్, అనుంపల్లి సర్పం చు నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యులు కాయల మహేష్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మం డల పరిదిలోని అనుంపల్లి గ్రామంలో మంగళవా రం పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్య శంకర్‌నాయక్‌ను కలి సిన వారు రామగిరి ఎగువ, దిగువతండాల్లో ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. నిరుపే దలైన ఎస్టీలకు ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కేటాయించి వారి అభి వృన్నతికి పాటుపడాన్నారు. హంద్రీనీవా ద్వార రామగిరి చెరువుకు నీటిని విడుదల చేస్తూ చెరువు సమీపంలో ఫారెస్టు భూములను ఎస్టీలకు పంపిణీ చేస్తూ సాగుకు అవసరమయ్యే విత్తనాలు, విత్తన మందులు, పరికరాలను అందజేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. దీంతో స్పందించిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

# రామచంద్రారెడ్డి సేవలు మరువలేనివి - ఎంపిడిఒ



రామచంద్రారెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

యల్లనూరు, జూలై 30 ప్రభాతవార్త

అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ చంద్రారెడ్డి సేవలు మరువల ేనివని ఎంపిడిఒ వీరాజు పేర్కొ న్నారు. రామచం ద్రారెడ్డి పదవీవిరమణ చేస్తున్న సంద ర్భంగా మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఆలయనకు సన్మానసభ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి గంగాదేవి హాజర య్యారు. ఈ సందర్బంగా రామచంద్రారెడ్డి ఆయన సతీమణి సుధారాణిలను ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ రామచంద్రారెడ్డి వృత్తే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందా రన్నారు. వారి శేషజీవితం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వుం డాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఏపిడి వెంకటరత్నం, ఏపిఒ షబ్బీర్ బాష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ భవనంలో డీఈఓ ఆఫీస్..!

## - డీఈఓ ఆఫీస్ అద్దె కూడా చెల్లిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం


## - సొంత భవనం ఉన్న పట్టించుకోని వైనం - ఇది జిల్లా విద్యాశాఖ తీరు



ప్రైవేట్ స్కూల్ అద్దె భవనంలో ఉన్న డీఈఓ ఆఫీస్



కమలానగర్‌లో ఉన్న పాత డీఈఓ ఆఫీస్



నిధులకోసం అధికారులు పంపిన ప్రతిపాదన పత్రం

అనంతపురం న్యూటౌన్, జులై 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఓ ప్రైవేట్ స్కూల్ అద్దె భవనంలో కొనసాగుతుంది. ఆ కార్యాలయం అద్దెను కరెంటు బిల్లును కూడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం చెల్లిస్తుండడం గమనార్హం. జిల్లా విద్యాశాఖను సొంత భవనం ఉన్నప్పటికీ ఆ భవనంలోకి వెళ్లడానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా పట్టించుకోకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం గతంలో జిల్లా కేంద్రంలో కమలానగర్‌లో ఉన్న సొంత భవనంలో ఉండేది. అయితే ఆ కార్యాలయాన్ని అప్పటి విద్యాశాఖ కమిషనర్ చిన్న వీరభద్రుడు పరిశీలించి, ఇది ఒక గుహలా ఉందని, గదులు చిన్నవిగా ఉన్నాయని, మొదటి అంతస్థుకు ఎక్కడానికి, దిగడానికి ఇబ్బందిగా ఉందని, గుర్తించి తాత్కాలికంగా మరొక భవనంకి వెళ్లి, సొంత భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అప్పటి డీఈఓ (ప్రస్తుతం ఆర్జెడి) శామ్యూల్‌ను ఆదేశించడం జరిగింది. దీంతో అప్పుడు గిల్డఫ్ సర్వీస్ ఎయిడెడ్ స్కూల్ వెనుక ఉన్న భవనంలోకి వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే అప్పటికే ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమన్యాం గిల్డఫ్ సర్వీస్ ఎయిడెడ్ స్కూల్ యాజమాన్యంతో లీజు ఒప్పందం కుదుర్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఆ భవనంలో ఉన్న ఐదు రూములను జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏర్పాటుకు తీసుకొని సమగ్రశిక్ష నిధులు రూ.10లక్షలతో మరమ్మత్తులు చేసి గత రెండేళ్లకు పైగా అక్కడి నుంచే జిల్లా విద్యాశాఖ పాలనను కొనసాగిస్తున్నారు. ఇక కమలానగర్‌లో ఉన్న సొంత భవనంలో మాత్రం పరీక్షల విభాగం, డిసిఈబి, ఓపెన్ స్కూల్ విభాగాలతోపాటు అనంతపురం డిప్యూటీ డిఇఓ ఆఫీస్ మాత్రమే ఉంది. మిగిలిన సెక్షన్లు అన్ని అద్దె భవనంలో ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే ఉన్నాయి. గత కొంతకాలంగా ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఐదు గదుల్లో ఉ న్న డీఈఓ ఆఫీస్‌కు అద్దెతోపాటు కరెంటు బిల్లులను కూడా గిల్డఫ్ సర్వీస్ ఎయిడెడ్ స్కూల్ యాజమాన్యంకు చెల్లించడం జరిగింది. ఈ విషయం జిల్లా విద్యాశాఖకు ఆ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం చెప్పినప్పటికీ ఆయన మనోవేదనను పట్టించుకున్న నాథుడే లేరు. కనీసం ఫేస్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు మరుగుదొడ్లకు వెళ్లడానికి, గ్రౌండ్‌లో ఆడుకోవడానికి వెళ్లేందుకు కొంచెం దారి ఇవ్వాలని అప్పటి విద్యాశాఖ అధికారులను ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పలు మార్లు బ్రతిమలాడినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఆ కరస్పాండెంట్ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మొదటి అంతస్తులోనే ఐరన్‌తో దారి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ ఐదు గదుల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉండటం వలన ముందుగానే లీజుకు తీసుకున్న ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన ్యం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర నష్టం కలిగించినట్లు అక్కడ పరిస్థితిని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. జిల్లా విభజన తర్వాత సగం మంది ఉద్యోగులు, రికార్డులు, ఫర్నీచర్, కంప్యూటర్లు, ఇతర సామాగ్రిని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తరలించారు. మిగిలి ఉన్న సగం మంది ఉద్యోగులు, రికార్డులు, ఫర్నీచర్స్, కంప్యూటర్లను సొంత భవనంకు మరమ్మత్తులు చేసి అక్కడి నుంచి జిల్లా విద్యాశాఖ పాలనను కొనసాగించడానికి అవకాశం పుష్కలంగా ఉంది. ఇదే విషయంపైన గతంలో వార్త దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో అప్పటి డీఈఓ సాయిరాం స్పందించి పాత డీఈఓ ఆఫీసును పరిశీలించి, మరమ్మత్తులు కోసం ఏపిఈడబ్ల్యూ ఐడిసి ఇంజినీర్లతో అంచనాలు వేయించి, మరమ్మత్తుల కోసం రూ.20 లక్షలు, సొంత భవనం నిర్మాణం కోసం దాదాపు రూ.4కోట్లు అవసరం అని ప్రతిపాదనలను అప్పట్లోనే రాష్ట్ర విద్యాశాఖకు పంపించడం జరిగింది. అయితే ఆ ఫైల్ రాష్ట్ర విద్యాశాఖ పట్టించుకోకుండా మూలన పడేసిందని తెలిసింది. దీంతో మొదట్లోనే ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం లీజుకు తీసుకున్న ఆ ఐదు గదుల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏర్పాటు కావడంతో ఆ ఐదు గదులకు ఫేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వేలాది రూపాయల అద్దె, కరెంటు బిల్లు చెల్లిస్తుండడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి పాత డీఈఓ ఆఫీస్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి, సకాలంలో పనులు పూర్తి చేయించి, ఆ కార్యాలయం నుంచి జిల్లా విద్యాశాఖ పాలనను కొనసాగించాలని పలువురు విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పలువురు ఎంఈఓలు, హెచ్ఎంలు, టీచర్లు పలువురు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు కోరుతున్నారు. అయితే దీనిపై జిల్లా విద్యాశాఖ ఏవిధంగా స్పందిస్తుంది అన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై వివరణ అడగడానికి వార్త రిపోర్టర్ మంగళవారం సాయంత్రం 4:03 గంటలకు డీఈఓ బి.వరలక్ష్మికు ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు.

**డీఈఓ ఆఫీసుకు బాడుగ నేనే చెల్లిస్తున్నాను : పేస్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి**

ప్రస్తుతం గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ ఆవరణంలోని భవనంలో వున్న 5 గదుల్లో వున్న డీఈఓ ఆఫీసుకు సంబంధించి బాడుగ సొసైటీకి తానే స్వయంగా చెల్లిస్తున్నాను. ఒక గదికి నెలకు 3,500 చొప్పున ఐదు గదులకు రెండేళ్ళ పాటు సొసైటీకి అద్దె చెల్లించడం జరిగింది. అదే విధంగా కరెంటు బిల్లు కూడా చెల్లించడం జరిగింది. డీఈఓ ఆఫీసు ఇక్కడికి రావడం వలన నాకు దాదాపు 6 నుంచి 8 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. కనీసం ఇప్పటికైనా నా సమస్యకు పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాను.

**CHANGE OF NAME**

I, Sheik Shabana Begum (Old Name) W/O Wajidulla Siddavatam, D.No. 13-2-180-7, F.No. 101, Rajahamsa Paradise, Anantapur-515001 Anantapur (Dist) Andhra Pradesh. Changing My Name From Sheik Shabana Begum (Old Name) To **Shaik Shabana Begum** (New Name). Henceforth, I Am Being Called As **Shaik Shabana Begum** For All Purposes.

# ఏఎస్సై జి.నరసింహులు పదవీవరమణ



ఏఎస్సైని సన్మానిస్తున్న బంధుమిత్రులు



ఏఎస్సై జి.నరసింహులును సన్మానిస్తున్న ఎస్సై ధరణీబాబు




పదవీవరమణ సభలో మాట్లాడుతున్న ఏఎస్సై నరసింహులు

తనకల్లు, జూలై 30, ప్రభాతవార్త:

తనకల్లు ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి. నరసింహులు మంగళవారం పదవీవిరమన పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ధరణీబాబు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏఎస్సై జి.నరసింహులు పదవీవిరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్సై ధరణీబాబు మాట్లాడుతూ అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ నరసింహులు మండలంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన విధులను శ్రద్ధాశక్తులతో నిర్వహించారన్నారు. 2024 సార ్వత్రిక ఎన్నికల సమయంలో నేను లేని పక్షంలో తానే రాత్రింబవులు ఎటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన విధులను చాకచక్యంగా నిర్వర్తించిన వ్యక్తి ఏఎస్సై నరసింహులు అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. అలాగే సమస్యతో ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే ఇరువురితో మాట్లాడి వారికి న్యాయం చేసి వారి సమస్య పరిష్కరించేవాడన్నారు. మండలంలో ఏఎస్సైగా విధులునిర్వహించి మంచి పేరు తెచ్చుకున్న నరసింహులు పదవీవిరమణ పొందడం నాకు చాలా బాధరకమని, కానీ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఎప్పటికైనా పదవీ విరమణ పొందడం తప్పదన్నారు. ఏఎస్సై నరసింహులు మాట్లాడుతూ తనకల్లు మండలంలోని మల్రెడ్డిపల్లిలో పుట్టి పెరిగి పోలీస్ విధులు నిర్వహించానన్నారు. అదేవిధంగా నేను గాండ్లపెంట, పట్నం, హిందూపురం, నల్లచెరువు తదితర పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించానని, ఏ గ్రామంలో కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓ వైపు నా ఉద్యోగ ధర్మాన్ని ఇంకో వైపు నా ప్రజలలో మంచి పేరు తెచ్చుకుంటూ నా కర్తవ్యాన్ని నేను కాపాడానన్నారు. తనకల్లు ఎస్సై ధరణీబాబు అతి కొద్ది రోజుల్లోనే ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందనీ, ఇటువంటి ఎస్సై ్ తో ఎన్ని సంవత్సరాలు అయినా విధులు నిర్వహించాలనిపిస్తుంది కానీ పదవీ విరమణ పొందడం చాలా బాధకలుగుతోందన్నారు. నాకు సహకరించిన మా పోలీస్ సిబ్బందికి, గ్రామ ప్రజలకు, నాయకులకు, బంధుమిత్రులకు పేరుపేరుతా ధన్యవాధాలు తెలియజేసుకుంటున్నా అని జి. నరసింహులు తెలిపారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL
(On the file of the Hon'ble Ist ADDITIONAL DISTRICT JUDGE)
ANANTHAPURAMU

**M.V.O.P. No: 175/2023**

Between:

1) Chinthapanti Venkatarami Reddy & 2 others ... **Petitioners**

AND

1) M/s MMK Logistics rep. by its Manager & 2 others .. **Respondents**

NOTICE TO RESPONDENT NO:1

To,

M/s MMK Logistics rep. by its Manager, O/o TCP Gate, Kohima, Nagaland - 797001, (owner of crime vehicle lorry bearing No. NL-01- L-4239)

where as the above said petitioner filed the above case seeking compensation against you. The above case is posted on 28/08/2024 at 10.30 A.M. for your appearance of you have filed to appear before the said court personally or through an Advocate on that date. The matter will be decided exparty.

*"By order of the court"*

**P.CHENNA REDDY,** Advocate, Ananthapuramu, Andhra Pradesh
Mobile No : 9440093880

**GUNTAKAL MUNICIPALITY**
**e procurement Short Tender Notice**

| S. No | e -Tender Notification No | No of works | Estimate Cost Amt. |
|---|---|---|---|
| 1 | 05/2024-25/General Funds/E1 dated : 30.07.2024 short tender | 2 | Rs. 19.00 Lakhs |

Further details can been seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in

**Sd/- Commissioner, Guntakal Municipality.**

# రహదారికి ఇరువైపులా కంపచెట్ల తొలగింపు



రహదారి పక్కన ముళ్లపొదలను తొలగించిన దృశ్యం

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని కేశవరాయు నిపేట గ్రామ రహదారికి ఇరువై పులా వునన ముళ్లపొదలను మంగళవారంనగ్రామానికి చెం దిన వైకాపా నాయకుడు, రైతు ప్రభాకర్‌రెడ్డి సొంత ఖర్చుతో తొలగించినట్లు గ్రామ స్తులు తెలిపారు. ప్రజలు, రైతులు, బాటసారులు నిత్యం ఈ రహ దారి గుండా ప్రయాణిస్తుంటా రని ఎగుడుదిగుడు వున్న రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారని సమస్య తీవ్రతను గ్రహించన రైతు ప్రభాకర్‌రెడ్డి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు అనుమ తితో రహదారికి వున్న గుంతలను మట్టితో పూడ్చినట్లు గ్రామస్తులు తెలిపా రు. ఇందుకు దాదాపు 20 వేల రూపాయలు ఖర్చు అయినట్లు ఆయన తెలిపారు. గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

# నిత్యావసర సరుకుల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు - తహశీల్దార్

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గుత్తి - తాడిపత్రి రోడ్డులోని శ్రీకైలాష్ ట్రేడర్స్, మోర్‌సూపర్ మార్కెట్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ బాలమ్మ తెలిపారు. ఈ ప్రత్యేక కౌంటర్లలో నిర్ణయించిన ధరల మేరకు కందిపప్పు కిలో 160 రూపాయలు, స్టీమ్ సోనారైస్ కిలో 49 రూపాయలు, పచ్చిసోనారైస్ కిలో 48 రూపాయలతో విక్రయిస్తున్నట్లు ఆర్ఐ ఆదినారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్‌డిటి సూర్యనారాయణ తెలిపారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

మండల కేంద్రం కమల పాడు రోడ్డు, రాఘవేంద్రకా లనీలో వున్న అగాపే ఆశ్రమం లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాడికి గ్రామానికి చెందిన రాజు గతంలో ఆశ్రమాన్ని సంద ర్శించి అన్నదానం నిర్వహి స్తా మని తెలుపగా ప్రస్తుతం ఆయన ఆశ్రమానికి వచ్చి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

04ATP30_04ATP30.qxd 30-07-2024 PM 10:54 Page 1



# రెండు సంవత్సరాల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాం

## - 2.5 కోట్లతో నగర పంచాయితీ సుందరీకరణ..!

## - అక్రమ లేఔట్లను అనుమతించే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే రాజు



కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, జులై 30 ప్రభాతవార్త

నగర పంచాయితీ సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడానికి 2.5 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అన్నారు. మంగళవారం మడకశిర నగర పంచాయితీ సాధారణ సమావేశం చైర్మన్ లక్ష్మి నరసమ్మ, కమిషనర్ రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో మడకశిర పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడానికి మీ అందరి సహకారం అవసరమని సభ్యులను కోరారు. మడకశిర నగర పంచాయితీ పరిధజలో లే ఔట్‌లు వేసే వారి ప్రభుత్వ నిబంధనల మేరకు మున్సిపల్ అనుమతి పొందిన వారికి లే ఔట్‌లు వేయడానికి అనుమతించాలని అక్రమంగా లే ఔట్‌లు వేసిన వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అనుమతి లేని లే ఔట్లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన అలాంటి వారికి ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం చేయరాదని అధికారులకు తెలియజేశారు. అక్రమ లే ఔట్లను ఎవరు కూడా ప్రోత్సహించరాదని సభ్యులకు, అధికారులకు సూచించారు. నగర పంచాయితీలోని 20 వార్డులలో 10 కోట్ల రూపాయలతో సిమెంట్ రహదారులు, మురికి కాలువల ఏర్పాటు చేయు విధంగా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అనుమతి వచ్చిన వెంటనే ఆ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 2.50 కోట్లతో నగర పంచాయితీ పరిధిలోని ప్రధాన రహదారుల మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లలో విద్యుత్ లైటింగ్, పూల మ ఒక్కలు పెంచడం, డివైడర్లకు రంగులు వేయడం, మడకశిర పట్టణంలోనికి ప్రవేశించే ఐదు రహదారులలో స్వాగత తోరణాలు సైతం ఏర్పాటు చేసే వవిధంగా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. వారపు సంత మార్కెట్‌లో వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఆగస్టు చివరి వరకు నగర పంచాయితీలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు 200 రూపాయలకు ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి కనెక్షన్ ఇచ్చే విధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ సంబంధించిన అన్ని వార్డుల కౌన్సిలర్లు ప్రత్యేక చొరవ తీసుకొని మీ వార్డులలోని వారికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్య పరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులకు తెలియ జేశారు. అదే విధంగా, రేషన్ కార్డులేని వారికి అందించే కొళాయి రుసుమును 6వేల నుంచి 4 వేల రూపాయలకు తగ్గించాలని కూడా సూచి ంచారు. పెనుకొండ రోడ్డు, హిందూపురం రోడ్డు మరోచోట ప్రజలకు అవసరమైన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేయు విధంగాపార్లమెంట్ సభ్యుల నిధులతో సమన్వయం చేసుకొని నిర్మాణం చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలియజే శారు. ప్రధాన రహదారుల పక్కన ఉన్న మాంసం దుకాణాలను వేరొక చోటుకి మార్చడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని తహశీల్దారుకు కోరడం జరిగిందని, స్థలం కేటాయించిన వెంటనే వాటిని మార్చడం జరుగు తుందని తెలియజేశారు. పట్టణంలో పందుల సంచరించకుండా చూడడంతో పాటు పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రత్యామ్నాయం కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అన్ని వార్డులలోను దోమల నిర్మూలనకు ఫాగింగ్ నిత్యం కొనసాగిస్తూ ఉండాలని తెలియ జేశారు. మంచి నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయి స్తూ ప్రజలకు కలుషితం లేని నీరు అందించాలని పేర్కొన్నారు. మెప్మాలో రిసోర్స్ పర్సన్‌లు, సభ్యులను వేదిస్తున్నారని రుణాలు పొందిన సభ్యుల వద్ద రుణాలు వస్తువుల సైతం పక్షపాత వైఖరి చూపిస్తూ మహిళ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కౌన్సిలర్ రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి పర్యటన అనంతరం ప్రత్యేక మెప్మా వారి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, సుజాత, నాయక్, సరస్వతమ్మ, తిమ్మక్క, ప్రభావతి తదితర సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# బాగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ - బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల తనిఖీ

## - ప్రిన్సిపాల్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు



విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



ప్రిన్సిపాల్ సునీత, సిబ్బందికు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్



సిబ్బందితో సమావేశమై చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త

గురుకుల పాఠశాల విద్యార్థినీలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంది ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. గురుకులంలో కలియతిరిగిన కలెక్టర్ తరగతి గదులు, హాస్టల్, వంటగది, స్టోర్ రూమ్, ఉపాధ్యాయుల నివాస సముదాయంను పరిశీలించిన అనంతరం విద్యార్థినులతో కాసేపు గురుకులంలో ముచ్చటించి విద్యార్థులకు మౌళిక వసతులను మెరుగుపర్చాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉత్తీర్ణత శాతం పెంచాలని గురుకులం ప్రిన్సిపాల్ సునీతను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో విద్యా శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన, వెనుక బడిన తరగతుల సంక్షమశా ఖ, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌లను ఒకచోటకు తీసుకువచ్చి ఒక ఎడ్యుకేషన్ సెక్టార్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతినెల మొదటి మంగళవారం ఎడ్యుకేషన్ సెక్టార్ బృందంతో సమీక్ష నిర్వహించడం వచ్చే నెల నుండి మొదలవుతుందన్నారు. అన్నిచోట్ల అధ్యాపకులు, స్టూడెంట్స్ అకాడమిక్, స్పోర్ట్స్ యాక్టివిటీలపై సమీక్ష నిరవహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులు అడిగిన చోట పాఠశాలల్లో సీట్లు కేటాయింపు చేపట్టడం జరిగిందని, అకడమిక్ ఇయర్ మొదలు కావడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు అన్ని కల్పించాలని, అన్నిచోట్ల స్పోర్ట్స్ యాక్టివి టీలను చేపట్టాలని చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డీసీఓ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హసాన్ బాషా, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకుడు సాయి వ ంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల వేర్వేరుగా చనిపోయిన ఇద్దరు పోలీసుల కుటుంబాలకు కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ



బాధితులకు చెక్‌ను అందిస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఏఆర్ ఎస్సై, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాలకు కార్పస్ ఫండ్ కింద రూ.2 లక్షల విలువ చేసే చెక్కులను జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ, మంగళవారం అందజేశారు. జిల్లా ఏఆర్ విభాగంలో పన ఇచేస్తున్న ఏఆర్ఎస్సై హాజీపీరా, ఏఆర్ హెడ్ క ఆనిస్టేబుల్‌శ్రీరాములు నాయక్, ఇటీవల మృతి చెందారు. ఏఆర్ ఎస్సై హాజీపీరా భార్య వహీదా, ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు నాయక్ భార్య పూజకు కార్పస్ ఫండ్ కింద చెరో రూ.ఒక లక్ష ప్రకారం మొత్తం రూ.2 లక్షలు విలువ చేసే చెక్కులు ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ ఇందిర, సూపరిం టెండెంట్ ప్రసాద్, జిల్లా ప్రతినిధి జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఏఆర్ ఎస్సై, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాలకు కార్పస్ ఫండ్ కింద రూ.2 లక్షల విలువ చేసే చెక్కులను జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ, మంగళవారం అందజేశారు. జిల్లా ఏఆర్ విభాగంలో పన ఇచేస్తున్న ఏఆర్ఎస్సై హాజీపీరా, ఏఆర్ హెడ్ క ఆనిస్టేబుల్‌శ్రీరాములు నాయక్, ఇటీవల మృతి చెం దారు. ఏఆర్ ఎస్సై హాజీపీరా భార్య వహీదా, ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు నాయక్ భార్య పూజకు కార్పస్ ఫండ్ కింద చెరో రూ.ఒక లక్ష ప్రకా రం మొత్తం రూ.2 లక్షలు విలువ చేసే చెక్కులు ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ఎస్‌బి సిఐ ఇందిర, సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివా సుల నాయుడు, ఆనంద్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో అనారోగ్యాలు దరి చేరవు..

## - ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్



టెన్నిస్ ఆడుతున్న దృశ్యం

ధర్మవరం రూరల్, జులై 30 ప్రభాతవార్త

క్రీడలు ప్రతి వ్యక్తికి ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని, క్రీడలు ఆడిగితే అనారోగ్యాలు దరి చేరవు అని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పట్టణ ంలోని బిఎస్సార్ గర్ల్స్ హై స్కూల్ ముందువైపు గల ఇం డోర్ స్టేడియంలో కాసేపు బ్యాడ్మింటన్ ఆడారు. రాకెట్ పట్టి క్రరీడాకారు లను ఎంతో ఉత్సాహపరిచారు మంత్రి. అదే విధంగా తోటి క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ క్రీడల పట్ల తనకున్న ఆసక్తిని కూడా కనపర్చడం అందరిని ఆకట్టుకున్నారు. క్రీడలలో మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యం కూడా లభిస్తుందని ప్రజలకు వారు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ తమకు వీలున్న సమయంలో క్రీడలను ఆడాలని తెలిపారు. అప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. అనంతరం బ్యాడ్మింటన్ క్రీడాకారులుతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధనవంతుగా ఇండోర్ స్టేడియంకు సహా య సహకారాలు అందిస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొత్త బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జూలై 30 ప్రభాతవార్త

ఏపిఎస్ఆర్టీసికి సంబంధిం చిన మూడు కొత్త బస్సులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం మంగళవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రయా ణీకుల సౌకర్యార్థం కొత్త బస్సు లను ప్రారంభించడం జరిగింద న్నారు. త్వరలో మరో నాలుగు కొత్త బస్సులను గుంతకల్లు డిపోకు రప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయా ణీకులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించి సురక్షితంగా తమ గమ్యానికి చేరుకోవాలని ఆయన సూచిం చారు. అనంతరం డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ బాలాజీదయాల్ మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతికి ఒక బస్సు, మిగిలిన రెండు బస్సులను ఆదోనికి తిప్పనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోద రులు గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయ ణస్వామి, నాయకులు బండారు ఆనంద్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, గుమ్మనూరు నారాయణ, కృష్ణారెడ్డి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలో రూ.13.80 కోట్లతో పలు అభివృద్ధి పనులు

## - నగర ప్రజల తాగునీటికే అధిక ప్రాధాన్యం - నగరపాలకసంస్థ మేయర్ మహమ్మద్‌వసీం



నగరపాలకసంస్థ మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, జులై 30 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో 13.80 కోట్లతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నామని నగరపాలకసంస్థ మేయర్ మహమ్మద్‌వసీం తెలియచేశారు. మంగళవారం అనంతపురంలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జనరల్ ఫండ్ నుండి 7.29 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 3.89 కోట్లు, ఎన్ క్యాప్ నిధుల నుండి 2.60 కోట్లతో పనులు చేపట్టనున్నామన్నారు. ఈ పనులకు సంబంధించి టెండ ర్లు పూర్తి అయ్యాయని అనంతపురం ఎంపి, ఎమ్మెల్యే, నగరపాలకవర్గం సహాయ సహకారాలతో అనంతపురం నగరంలోని అభివృద్ధికి శ్రీకారం చుట్టామ న్నారు. ప్రధానంగా నగరంలో ఏ విధమైన తాగునీటి సమస్య లేకుం డా చేయాలనే ఉద్దేశ్యంతో ముందుగానే తగు చర్యలు చేపట్టడానికి నిధులు కేటా యించి పనులు చేపడతామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రెండు కోట్లు వెచ్చించి 760 హెచ్‌పి మోటరు, పంపు ఇతరత్రా విడి భాగాలను సమకూర్చుతామన్నారు. మరో 50 లక్షలతో జనరల్ ఫండ్ నుండి 500 హెచ్‌పి మోటరును ఏర్పాటు చేయబోతున్నామని తెలియ చేశారు. పిఎబిఆర్ డ్యాంలోని నీటి పంపింగ్ కేంద్రం వద్ద ఆరు నెలల క్రితం పాత మోటర్లు కాలిపోవడంతో నగరానికి తాగునీటి సమస్య ఏర్పడిందని అలాంటి సమస్య రాకుండా వుండాలని కొత్త మోటర్లను కొనుగోలు చేస్తున్నా మని తెలియ చేశారు. రాంనగర్ 80 అడుగుల రోడ్డు నుండి నీరు ప్రగతి పార్కు మీదుగా 2.20 కోట్లతో ఎన్ క్యాప్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపడు తున్నామన్నారు. అనంతపురం నగరంలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గము, ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మా ణాలు, రోడ్డు సౌకర్యం, కల్వర్టుల నిర్మాణానికి పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగు పరచడానికి వాహనాలు ఇతరత్రా సౌకర్యాలు కల్పిం చబోతున్నామ న్నారు. నగరంలో కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం చేపట్టబోతున్నామని ఆయన తెలిపారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ఎమ్మెల్యే జయరాంను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 30 ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్యదైవం జన్మస్థలమైన సేవాఘడ్‌లో బం జారా నాయకులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని గుంతకల్లు ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం అభి నందించారు. మంగళవారం మం డలంలోని సేవాఘడ్‌లో సంత్‌సే వాలాల్‌మహారాజ్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా శిబిరాన్నిప్రారంభించిన ఆయన సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకున్నారు.

ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతంపలికి తీర్థప్రసాదా లు అందచేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ బంజారాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. ఉత్సవాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం నుండి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. శిబిరంలో వైద్యులు రామస్వామి నా యక్, వరుణ్, రాకేష్, సందీప్, శ్రవణ్, ఆనంద్, శివశంకర్, రామ్మో హన్, బాలాజీ, తదితరులు హాజరైన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు, నారాయణ, బిజెపి మహిళా మో ర్చా నేత విజయ లక్ష్మి, ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, అధ్యక్షులు జగన్నాథ నాయక్, ఉపాధ్యక్షులు కేశవనాయక్, బూక్యా వెంకట రమణనాయక్, బాలానాయక్, అశ్వర్థనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వారివారి పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## . ఎమ్మెల్యే కాలవ



చేపలను వదులుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, జూలై 30 ప్రభాతవార్త:

పట్టణ ప్రజలు వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకుంటేనే సంపూర్ణమైన ఆరో గ్యం లభిస్తుందని స్థానిక ఎ మ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పాలబావిలో గం భూషియా చేపలను ఆయన విడుదల చేసి దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభులుతున్న నేప థ్యంలో అంటు వ్యాధుల నివారణకు రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంగా ఎంపిక చేసిన నీటి నిలువ కేంద్రాల్లో 35వేల గంభూషియా చేపలను విడుదల చేసినట్లు ఆయన తెలి పారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా, బ్యాక్టి రి యా ప్రభల కుండా, ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా ముం దస్తు చర్యల్లో భాగంగా 13నీటి కుంటల్లో గంభూ షియా చేపలను విడుదల చేశామన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా నివసించే ప్రజలు పేదవారు కాబట్టి డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వారాలు భారిన పడి ఆర్థికంగా నష్టపోకుండా ఉండటానికి ఈ కార్యక్ర మం ఎంతో దోహదపడుతుందని తెలి పారు.

ప్రజలు అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు జ్వరాల భారిన పడకుండా వేడి చేసి చల్లార్చిన నీటిని వినియోగిం చుకోవాలని కోరారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఇంటిని ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఫ్రైడేని డ్రైడేగా పాటించాలని, దోమలు నిలువ ఉండే డ్రములు, పాత్రలు తదితర వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పురుషోత్తం, ధనార్జున, అంజి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థపై ఉన్న అవినీతి మరకను చెరిపేయండి

## - పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి - మున్సిపల్ ఆర్డి, కమిషనర్ పివివిఎస్ మూర్తికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన - ఎమ్మెల్యే కమిషనర్ మూర్తి మర్యాద పూర్వక బేటి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న కమిషనర్



కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జులై 30 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థపై ఉన్న అవినీతి మరకను చెరిపేసే విధంగా పని చేయాలని మున్సిపల్ ఆర్డి, కమిషనర్ పివివిఎస్మూర్తికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. కమిషనర్‌గా చార్జ తీసుకున్న తర్వాత ఆయన అర్బన్‌కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో మార్యద పూర్వకంగా బేటి అయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని సమస్యలపై ఎమ్మెల్యే కమిషనర్ చర్చించారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో పారిశుద్ధ్యం విషయంలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. గత కొన్నేళ్లుగా కార్పోరేషన్‌పై అవినీతి ముద్ర ఉందని, ఇక నుంచి ఎక్కడా అవినీతికి తావు లేకుండా చేయాలన్నారు. దీనికి పూర్తిగా తన సహకారం ఉంటుందన్నారు. నగర పాలక సంస్థ పరిధజలో తాజాగా ఉన్న పరిస్థితుల గురించి ఎమ్మెల్యే కమిషనర్ వివరించారు.

# ఆగస్టు 1న వందశాతం పింఛన్ల పంపిణీకు అన్ని చర్యలు తీసుకొంటున్నాం

## - సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



సీఎస్ నీరబ్‌కుమార్ నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త

ఆగస్టు 1వ తేదీన వందశా తం పింఛన్ల పంపిణీకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. విజయవాడలోని సీఎస్ క్యాంపు కా ర్యాలయం నుండి మంగళ వారం సాయంత్రం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్య క్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా కలెక్టర్ ఉరవకొండ మం డల పరిషత్ కార్యాలయం నుండి సమీక్షంలో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పింఛన్ లబ్దిదారులందరికీ ఇంటి వద్దనే పూర్తిగా పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పం పిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పింఛన్ల పంపిణీ సక్రమంగా చేపట్టేందుకు అన్నిరకాల చర్యలు తీసకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.